# జాలి ప్రభ

"అరుణ"

వెన్నెల విందార బోసినట్లుంది. జాజిపందిరి క్రింద ఏడేళ్ళ సుమబాల తాతయ్య ఒడిలో కూర్చొని చందమామతో దోబూచులాడుతూ!

"ఊ ... చెప్పమంటే కథ తాతయ్యా" అంది

"నేను కథ చెప్తే ఊ.. అనవె తెలిసిందా? బాల"

"అలాగే"

"అనగా అనగా . ఊ ఒకఊళ్ళో. ఊ - ఒక . ఊ - రాజు .... ఏంబాల" వంగిచూశాడు తాతయ్య రంగనాథం, బాల ముఖంలోకి బాల ఎప్పుడో నిద్దురపోయింది. "పిచ్చితల్లి" కథ చెప్పమని మారాం చేసినంతసేపులేదు మెలకువగా "అమ్మా! పండరీ దీనిని తీసుకెళ్ళమ్మా మేడమీదికి. నేనూవస్తాను లోపలికి". అన్నాడు తాతయ్య దాసీతో.

పండరి బాలను లోపలికి తీసికెళ్ళింది. తాతయ్య మేడమీది గదిలో బాలను పడుకోపెట్టి తాను ప్రక్కనే పడుకున్నాడు.

గత స్మృతులు మెదిలాయి తాతయ్య స్మృతి పథంలో. రైలు ప్రమాదంలో బాల తల్లి దండ్రీ కలకత్తా నుండి వస్తూ మరణించారు. ఇక చిన్నకొడుకు మద్రాసులో B. E. 4 వ సంవత్సరం చదువుతున్నాడు. హైదరాబాదులో ఉన్న ఈ మేడలో తాను రిటైర్డు పోలీసు ఆఫీసర్ కనుక పలుకుబడిమీద గౌరవంగా బ్రతుకుతున్నాడు. తల్లి దండ్రిలేని సుమబాలను పెంచేభారం తనమీద వేసుకున్నాడు. దాసి సుందరి బాగానే చూస్తుంది బాలను. తన ప్రాణం వున్నంతవరకు సుమబాలకు ఏలోటు రానీయకూడదనుకుంటూ రంగనాథం నిద్రపోయాడు.

♦ ♦ ♦

ప్రపంచాన్ని మేల్కొలుపుతూ ప్రభాకరుడు మెల్లమెల్లగా మబ్బుల్లోనుంచి బయటికి వస్తున్నాడు.

తాతయ్య స్నానం. జపంకానిచ్చి "అమ్మా సుమబాల లేమ్మా లే" అని మేల్కొలిపాడు సుమబాల స్నానపానాదులు కానిచ్చి 7 గం॥ కావస్తుండగా సుందరిచేత తల దువ్వించుకొని వచ్చింది పూలతోటలోనికి సుమారు ఐదేళ్ళమ్మాయి ఎవరో చింపిరి జుట్టు, చింపి బట్టలతో ప్రహరీ అవతల నిలబడి అందమైన పూలమధ్య రాణిలా విహరిస్తూ విచ్చీ విచ్చని గులాబి మొగ్గలా వున్న సుమబాలను చూచింది.

బాల ఆ అమ్మాయి దగ్గరకు వెళ్ళింది చక్కగా వున్న కేశ సంస్కారం లేని జుట్టు, చింకిగుడ్డలు చూచి ఎవరా అని ఆపాదమస్తకం పరీక్షగా చూచింది బాల. కాసేపాగి

"నీకేం కావాలి, పువ్వులా, మాసుందరి నడుగు ఇస్తుంది రా లోపలికి" అని గబగబా చేయి పుచ్చుకొని లోపలికి తీసువెళ్ళి, తోటలోని రకరకాల పువ్వులచెట్లు చూపింది బాల ఆ అమ్మాయికి మౌనంగా, కుతూహలంగా బాల వెంటనే నడిచింది చంద్రప్రభ.

"ఇవి చాలా బాగున్నాయి కదూ; నీపేరేమిటి? మాట్లాడవేం" అంది బాల.

"నా పేరు చంద్రప్రభ నాకన్ని పూలు నచ్చాయి. ఈ తోటంతా ఎవరిది? తోటమాలి పూలుకోస్తే కోపడడూ"

"మాదే ఈ తోట" గర్వంగా పద్మాల్లాంటి కళ్ళను తిప్పింది బాల. నీవుకూడా నాలాగే జడ వేసుకొని పువ్వులు పెట్టుకొందువురా, ఇంట్లోకి వెళ్దాం."

మేడలోకి వెళ్ళారు యిద్దరూ. "సుందరీ సుందరీ ప్రభకు కూడా జడవేసి ముఖం కడుగు ఏం"

"ఈ పిల్ల ఎవరమ్మా" అంది సుందరి.

"బట్ట ప్రశ్నలు వేయకు. సుందు జడవెయ్యి. ప్రభ నీ గౌను చినిగిపోయిందిగా. నా గౌను తొడుక్కుంటావా?"

"ఒద్దు... బాలా..."

"అలా కాదు నీవు తొడుక్కోవాలి."

"మా అమ్మ కోప్పడితే"

"ఏరేం పరవాలేదు" ముస్తాబయింతర్వాత హాల్లో తాతయ్య సోఫాలో కూర్చుని వార్తాపత్రిక చదువుతున్నాడు. "తాతయ్యా నా స్నేహితురాలు ప్రభ ఈ అమ్మాయి" తాతయ్య మందహాసం చేశాడు.

'వెళ్ళి ఆడుకోండమ్మా బాలా' 'అలాగే' అన్నారు. ఒక గదిలో రకరకాల ఆట వస్తువులు అమర్చి ఉన్నాయి. గదిలోకి వెళ్తుండగా "బాలా నీకు బొమ్మరిల్లు కట్టటం వచ్చా" అంది ప్రభ.

ఉహు రాదు మట్టిలో ఆడితే కురుపులొస్తాయి చేతికి అని మా తాతయ్య చక్కని బొమ్మరిల్లు కొనిపెట్టాడు. రా చూదువుగాని"

గుఱ్ఱం, సైకిలు, బొమ్మరిల్లు, రెండు పెద్ద బొమ్మలు మట్టివి, చిన్న చిన్న కుండలు అవి వున్నాయి.

"అబ్బ ఎంత ముద్దొస్తోంది బొమ్మరిల్లు బాలా. ఆడుకొందామా మరి"

"ఇప్పుడు అమ్మ దగ్గరకిగాని రేపొస్తానే ఏం"

"రోజూ వస్తావా మా యింటికి. రేపు తప్పక రావాలి సుమా."

"అలాగే" అని ఇంటికి వెళ్లింది ప్రభ.

♦ ♦ ♦

"ఇన్ని పూలు ఎక్కడివే నీకు. పాపకు జ్వరం. చూచుకోమంటే [illegible] ఎక్కడికి వెళ్ళావు. 9 గం॥ అవుతోంది వనికి

వెళ్ళొద్దామరి. నీ సింగారం ఎవరిక్కాలి." అని తిట్టింది చంద్రప్రభ తల్లి.

"అమ్మా యిప్పుడు చూచుకొంటానే తమ్ముణ్ణి. నీవు వెళ్ళు. బువ్వ ఎప్పుడు పెట్టుతావు. ఆకలేస్తోంది." అంది.

"మధ్యాహ్నం పెడతానమ్మా పైసలు తెచ్చి. తండ్రి వుంటే నీకీ అవస్థ వుండేది కాదు కదా" అంది.

పాపం ప్రభ తండ్రి లారీక్రిందపడి అకస్మాత్తుగా చనిపోయాడు. వాళ్ళమ్మ వంటమనిషిగా వుండి ఒకరింట్లో చాలీచాలని సంపాదనతో ఒక గదిలో ఉంటున్నారు.

ప్రభ, సుమబాల సంగతి చెప్పి తనను రేపు మళ్ళీ రమ్మంది గనుక పాపను అప్పుడే చూచుకోమంది. కాని సాయంత్రం 4 గం॥ కాగానే ప్రభ సుమబాల దగ్గరికి మళ్ళీ వెళ్ళింది. చిన్న పిల్లల హృదయం అటువంటిది. వారి స్నేహం నిర్మలమైనది.

మెల్లగా గేటుతీసి "బాలా బాలా" అని పిలిచింది. తాతయ్య వచ్చి "బాల ఫలహారం చేస్తోంది. రామ్మా లోనికి" అని పిలిచాడు.

ప్రభ లోపలికి వెళ్లింది. తనను కూడ ఫలహారం పెట్టారు. తర్వాత బొమ్మల గదిలోకి వెళ్ళారు. ఒక బొమ్మను తీసింది బాల. ఆ బొమ్మ రంగు నగంపోయి, విరిగి వుంది. ఇంకొకటి రబ్బరుది కావటంవల్ల, అది ప్రయ్యాలతో వుండటం చెక్కు చెదరలేదు.

"ప్రభా బొమ్మకు నీళ్లు పొయ్యాలి సబ్బు, బాల్చితో నీళ్లు తువ్వాలు, పీట అన్నీ తీసుకురా. నిన్న పొద్దునెప్పుడు పోశానో. వేడినీళ్లు ఉన్నాయేమో సుందరి నడుగు అన్నీ యిస్తుంది నేను ఈలోగా గౌను ఏది వెయ్యాలో తొడగాలో చూస్తాను. ప్రభ దాసి దగ్గరకువెళ్ళి అన్నీ తీసుకొచ్చింది. సుమబాల తనపెట్టెతీసి బొమ్మ గౌనులలోని సరికొత్తగౌను తొడగటానికి తీసింది. ప్రభ "ఎంత బాగుందీగౌను" ఆశ్చర్యాన్ని వెలిబుచ్చింది. తననిదివరకు ఎప్పుడు అటువంటిది చూడలేదుగనుక బొమ్మకు నీళ్ల పోశారు కాని నీళ్లవేడిగా పొయ్యటంవల్ల, సబ్బుదాగా రుద్దటంవల్ల బొమ్మరంగు పూర్తిగాపోయి, కరిగి పోసాగింది. ఇద్దరు బిక్క మొహం వేసుకొని తాతయ్యదగ్గరికి వెళ్ళారు.

"తాతయ్యా బొమ్మచూడు ఎలా అయి పోయింది" తాతయ్యా....

"పోనీలేమ్మా ఇంకొకటి కొంటాను. ఇవాళ ఇంకో ఆట ఆడుకోండమ్మా ఏం"

"ఉ నేనసలు ఆడుకోను యీవాళ"

"మాయింటికి వస్తావా మరి బాలా" అని ఆహ్వానించింది.

చిన్న గది అది. చీకటిగా వుంది. సున్నంకు బదులు నల్లులను చంపిన మరకలున్నాయి. దోమలు తమ సంగీత ప్రావీణ్యాని చాటుతున్నాయి. ఇక వాయుదేవుడు దానిలోకి రావటానికే భయపడతాడుగా మోసు పాప ఒకవైపు మూల్గుతున్నాడు జ్వర తీవ్రతలో.

"మా తమ్ముడు బాల. జ్వరం వానికి. సరేగాని ఇందాక బొమ్మకు తొడిగినలాంటి గౌను నాకూ వుంది. ఇదిగో" నీ బొమ్మ గౌనుకంటే, ఈ గౌను బాగుందికదూ" అంది. ఒక అతుకులువేసివున్న సిల్కుగౌను మూటలోంచి తీస్తూను.

"ఛీ ఇదేం బాగుంది. నాకింకా మంచి వున్నాయి తెలుసా...." అంది బాల

"మాఅమ్మ ఈగౌనే బావుంది అంది. మా నాన్నగారు చనిపోయారు. అందువల్ల నాకు ఈ గౌనే కుట్టించింది అమ్మ

పాప దగ్గరిగాపోయింది బాల ప్రభ కూడ దగ్గరికివచ్చి 'పాపను చూడు మా నాన్నగారిలాగే ఉన్నాడట. అమ్మ చెపుతుంది.'

"బాగున్నాడు మీ పాప. మా యింట్లో అసలు పాపలు లేరుగా" చీకటయిపోతోంది నే వెళ్ళాలి ప్రభా. నాకు దారి తెలియదెలాగా" అంది బాల.

"మీకు బొమ్మ వుందిగా" "ఇవాళే విరిగి పోయిందే మరి"

'మీ తాతయ్య తెస్తారుగా సరే వెళ్ళు తాందా" బాలను యింటి దగ్గర దిగపెట్టి వీధిలో నడుస్తూ ఆలోచిస్తూంది చంద్రప్రభ చంద్రుడు వెన్నెల ప్రసారిస్తూన్నా నిన్నటంత కాంతివంతంగాలేదు నాకు బొమ్మ లేదు మరి ఎవరికి నీళ్లుపోయాలి. కాని పాప వున్నాడుగా. సరే ఇప్పుడే వెళ్ళి నీళ్లు పొయ్యాలి ' గబగబా ఇంటికి వెళ్లింది. అమ్మ యింట్లో లేదు పాపను తీసింది ప్రభ. ఒళ్లు వేడిగా మసలి సతిపోతోంది పాపకు. బొమ్మ చల్లగా వుంది కాబట్టి వేడి నీళ్ళ పోసింది. అబ్బో వేడినీళ్ళు పోస్తే పాపకూడా కరిగిపోతే. చల్లనీళ్ళే పొయ్యాలి పాపకు అని తోచిందా చిన్నారి బుర్రకు. రోడ్డుమీద ఉన్న కుళాయిలోని నీటిని తెచ్చి పాపను కాళ్ళమీద ఉంచుకొని నీళ్లుపోయ సాగియుంది పాప బెదురుగా చిరునవ్వు నవ్వాడు.

'మా పాప మంచిపాప ఏడవడు' ముద్దు పెట్టుకొని మళ్ళీ ఇంకో చెంబునీళ్ళు గుమ్మరించింది. పాప నవ్వుతాడే మరి

'పాప మా మంచి పాప నవ్వమ్మా. అరే ఇదేమిటి పాప ఇలా వున్నాడే...' తుడుస్తుంది.

ప్రభ అమ్మ వచ్చింది ఇంటికి.

'అమ్మా పాపను చూడు. పలకటంలే నీళ్ళు పోస్తే నవ్వాడు ఒకసారి. మళ్ళీ....'

ఆ ఏమయింది బాబుకు. బాబూ.... బా....బూ నిర్విణ్ణురాలయింది. వెక్కి వెక్కి ఏడుస్తూ 'బాబూ మీ నాన్న లాగె నీవు కూడా నన్ను వదిలిపోయావా బాబు ఇక లేదమ్మా మనకు,"

'అమ్మా.... ఇంకో పాపను తెచ్చుకుందామే.

బాల వాళ్ళయింటిలోకూడ పాప లేదు. వాళ్ళకు కూడా కొని యిద్దాం ఏం.'

'ఛీ... పాపను కొంటారటే పిచ్చి తల్లీ....'

'అమ్మా మనకు, బాయ కూడా బొమ్మ లేదు, పాప లేదు మరి దేనితో ఆడుకోవాలి.

( తరువాయి 25 వ పేజీలో )

ఈ సంస్థ అవతరిస్తూనే అవార్డు చలన చిత్రోత్సవం ఏర్పాటు చేసినది. తగు ప్రచారం ద్వారా ఈ సంస్థ తెలుగు ప్రేక్షకులలో ఉన్నతమైన అభిరుచి కల్గించగలదని విశ్వసిస్తున్నాం.

భరణీవారి దాటసారి విజయవంతం కావడం, అవార్డు చలన చిత్ర ప్రదర్శన, అంతర్జాతీయ చలన చిత్ర సంస్థ అవతరణ కారుచీకటిలో వున్న తెలుగు చిత్ర పరిశ్రమకు కాంతిరేఖలు కాగలవని ఆశిస్తున్నాం.

## వ్యాత్యాసం

(18 వ పేజీ తరువాయి)

యింటికొచ్చి నూతిదగ్గర స్నానం చేస్తాడు. ఆలోచనల్లేని మనసుతో హాయిగా గడిపేస్తాడు. మిరపకాయ కొరుక్కుని అంబలి తాగి, చాపమీద, సూరితో, పడుకుంటాడు.. తలలో.... కార్ఖానాలు, కరకర తెగిపోయే దూలాలు, దుమ్ముకొట్టిన గోళ్ళతో తోటి కూలీలు.... గజిబిజిగా గోల........కొత్తగా ప్రారంభించిన 'రాజా టెక్స్‌టైల్స్' లో రాత్రి దొంగలు పడి పుత్తడీరువాలు పదిలేశారు. వాటిని యర్రిం రాజు వేలం వేస్తున్నాడు, ఏడుస్తో, అప్పలకొండ పాట దగ్గిర నిలబడి పోయేడు.

ముకుందం రాసిన కథలు ఈమధ్య తిరుగుపోస్టులో వచ్చేస్తున్న సంగతీ, ఆ పర్నాటినుంచీ రంగమణీ, కనిపించర రాజారావు క్షవరం మానేసిన సంగతీ అప్పలకొండకి తెలీదు .... తెలుసుకునే అవసరమూ, అర్హతా, అతనికిలేవు.

ఆ నెలనుంచీ కూలీలందరికీ మూడు రూపాయలు పెంచుతున్నారన్న సంగతి మాత్రం సాయంత్రం తెలిసింది. దాన్ని అతను వూహించుకోలేదు.... హుషారుకు పట్టపగ్గాల్లేవు. మూడు దూలాలు కలిపి దాటేశాడు. రాత్రికి సూరిని గాలిలో ఎగరేసి పట్టుకున్నాడు. మామూలుగా అంబలి తాగేసి, కూనిరాగాలు ప్రారంభించాడు.

. దూరంనించి వేలంపాట కేకలు వినిపిస్తున్నాయ్ యింకా ***

## డాక్టరు శ్రీదేవి

(22 వ పేజీ తరువాయి)

ప్రవర్తించి వింతవ్యక్తులుగా చలామణీ అవుతారు. శ్రీదేవి నాయికలు అటువంటి వారే. అందుకనే - ఆమె వ్రాసే ప్రతి కథ - అందులో - మామూలు మనుష్యులమైన మనం వూహించలేని - మనుష్యుల- వారి ప్రవర్తనలతోనూ నిండివుండేది.

అన్నపూర్ణావారి ఒక చిత్రానికి ఆమె కథవ్రాయబోతుండగా ఆమె మరణించింది. దాదాపు నెలరోజులనుంచి ఆమె సుస్తీగా ఉంది. ఉదరకోశంలో కంతి పెరిగింది, చివరకు అదే ఆమెను మ్రింగివేసింది.

ఆమెకు భర్త, ఒక కూతురు, తల్లి, ఒక తమ్ముడు, చెల్లెలు ఉన్నారు,

కాలాతీతవ్యక్తులు, ఉరుములు మెరుపులు అన్న కథల సంపుటి ప్రచురింపబడ్డాయి. ఇంకా ప్రచురితం కావల్సిన కథలు, ఒమర్ ఖయాం గేయకావ్యం - ఇంకా ఎన్నో గేయాలు ఉన్నాయి,

ఇవన్నీ మనకు వదలి శ్రీదేవి వెళ్ళిపోయింది. — బ్రతికిఉంటే యింకా ఎన్ని ఉత్తమరచనలు చేసేదో అన్న ఆశ మనకు మిగిల్చి వెళ్ళిపోయింది. కాదు వెళ్ళిపోలేదు - కాలాతీత వ్యక్తులు నవలద్వారా ఆమె చిరంజీవి.

## జారిన ప్రభ

( 8 వ పేజీ తరువాయి)

అయినా బాబు లేస్తాడేమో, నిద్దుర పోతున్నాడేమో'

'ఆ అమ్మాయికి, చిన్నారి హృదయానికేం తెలుసు బాబు శాశ్వతంగా నిద్దుర పోతున్నాడని. మూల్గింది బాధతో ప్రభతల్లి.

ప్రభ ఆకాశం వైపు చూసింది: సూర్యప్రభ తల్లి పోతోంది- ఆకాశంలో చుక్కలు మెరుస్తున్నాయి- ఒక చుక్క ప్రభవైపు చూసింది- పాప నవ్వులా నవ్వింది చుక్క.

"అమ్మా' పాప అక్కడ కనిపిస్తున్నాడే అరిచింది ప్రభ-

ఆమె తల్లి మళ్ళీ ఏడ్చింది బాధగా —

## నగరంలో నాటకరంగం

(14 వ పేజీ తరువాయి)

ప్రఖ్యాత దర్శకుడు శ్రీ సి. ఎస్. రావు మొదలయినవారు అభినందనలు తెలిపారు.

ఏదో ఒక ప్రదర్శన ఒక్కసారి వెయ్యగలగటం అంత కష్టంకాదు. తిరిగి తిరిగి ప్రదర్శనలు వేయగలిగి, విబేధాలు మొదలయినవి చేరనీయ్యకుండా అందరినీ కలిసి కట్టుకొని పనిచేయగలగడంలోనే ఏదైనా సంస్థయొక్క గొప్పదనం కనిపిస్తుంది. అది ఐ. ఎన్. టి. సాధిస్తుందని ఆశిద్దాం.

భయపడకండి

పోలియో అను పిలువబడు స్నాయువాతం చూసి భయపడకండి.

ఆయుర్వేద పద్ధతులలో గ్యారంటీగా కుదర్చ గలం.

ఇప్పటికే ఎన్నో కేసులు కుదిర్చాం.

వివరములకు :

శ్రీ లక్ష్మీ నృసింహ
ఆయుర్వేద వైద్యశాల
మచిలీపట్నం.